

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

మంగళవారం | 8 | ఏప్రిల్, 2025 | పేజీలు 6

### రోటరీనగర్ మార్కెట్‌ను ఫిష్‌మార్కెట్‌గా మార్చేందుకు

# సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

రోటరీ నగర్ మార్కెట్‌ను, ద

శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రోటరీ నగర్ మార్కెట్ ను ఫిష్ మార్కెట్ గా తీర్చిదిదేందుకు గల సాధ్యాసాధ్యాలు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ స్థానిక రోటరీ నగర్ మార్కెట్ ను, శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రోటరీ నగర్ మార్కెట్ ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున, దీనిని ఫిష్ మార్కెట్ క్రింద వినియోగించుకునేందుకు గల సాధ్య సాధ్యాలను పరిశీలించి నివేదిక అందించాలని సూచించారు. ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు

- మిగతా 4లో



# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెండింగ్ ప్రజావాణి అర్జీలను వెంటనే డిస్పోజ్ చేయాలిద

ప్రతి శుక్రవారం ప్రజావాణి అర్జీల పరిష్కారంపై సమీక్ష

ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరిం చారు. తిరుమలాయపాలెం మండలం దమ్మాయి గూడెం గ్రామానికి చెందిన చీకటి శ్రీను తమ భూమి, బావి సీతారామ ప్రాజెక్టు పాలేరు లింక్ కేనాల్ క్రింద పోయాయని, బావికి సంబంధించిన పరిహారం సొమ్ము జమ కావడం లేదని, వీటని ఇప్పించేలా చర్యలు తీసుకో వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం కొదుమూరు గ్రామానికి చెందిన తాళ్లూరి వెంగళరావు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 112/ఏ లో 5 ఎకరాలలో మూడు ఎకరాల్లో గ్రీన్ హైవేకు వెళ్లాయని, తమ భూములకు అవసరమైన సర్వీస్ రోడ్డును వెంటనే నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింత కాని మండల తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం పట్టణానికి చెందిన షేక్ బడే సాహేబ్ తాను దివ్యాంగుడినని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం రాధా కృష్ణ నగర్ కు చెందిన జాస్తి చంద్రశేఖర్ డ్రైనేజ్ కాలుష్య నీరుతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, డ్రైనేజ్ కెనాల్ సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ కార్యాలయాల నుంచి వచ్చిన దరఖా స్తులపై తీసుకున్న చర్యల గురించి నివేదిక అందించాలని సూచించారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష ఉంటుందని అన్నారు. ప్రజావాణిలో మనకు వచ్చే దరఖాస్తులు మన పరిధిలో ఉంటే తప్పనిసరిగా పరిష్కరించాలని, ప్రభుత్వ నిర్ణయం, మార్గదర్శకాలపై స్పష్టత లేని పక్షంలో ఆ దరఖాస్తుదారులకు సరైన కారణాలు తెలుపుతూ సమాధానం రాయాలని, ప్రజలను మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని కలెక్టర్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు కృషి చేయాలి

విద్యార్థులు పుస్తకాలు చదవడం దినచర్యగా అలవర్చుకోవాలి

వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు ఆంగ్లభాష గ్రామర్ మెళుకువలు నేర్పించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు పుస్తకాలు చదవడం దినచర్యగా అలవర్చుకోని, బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ, గ్రౌండ్, లైబ్రరీ, టాయిలెట్స్, త్రాగునీరు, కిచెన్ షెడ్ లను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో చెత్త, శిధిలాల వ్యర్థాలు ఏమిటని ప్రధానోప్యాయుని ప్రశ్నించారు. పాఠశాల ఆవరణ ఎప్పుడు

- మిగతా 4లో

# విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు



## వర్షపు నీరు, వాడిన నీరు వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలి మున్సిపల్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సోమవారం ఇంజనీరింగ్ శానిటేషన్ విభాగాల సంయుక్త పర్యటనలో భాగంగా 14వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్ . ఈ సందర్భంగా వర్షపు నీరు, వాడిన నీరు సమర్ధవంతంగా వెళ్లేందుకు తగిన కాలువలు లేని ప్రదేశాలను పరిశీలించి. అవసరమైన చోట్ల కాలువలు లేవు ఆ వివరాలను సంబంధిత అధికారులకు పూర్తి వివరాలు తనకు తెలియజేయాలని సూచించడం జరిగింది. కాలువల నిర్మాణంలో నీరు ఎక్కడా నిల్చిపోయే అవకాశం లేకుండా సరైన డిజైన్‌తో చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే ఉన్న కాలువలను శుభ్రం చేయాలని, వాటిలో నీరు ప్రవహించేలా నిర్వహణ జరపాలని సూచించాం. శానిటేషన్ పనుల పురోగతిని పరిశీలించాము. ఈ పనులు సక్రమంగా, పక్కా ప్రణాళికతో నిర్వహించాలనీ శానిటేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము.

## పి ఎం యశస్విస్కాలర్షిప్ కు అర్హత సాధించిన టాలెంట్ స్కూల్ విద్యార్థులు



**సత్తుపల్లి, ఏప్రియల్ 7 (ప్రజాజ్యోతి) :** పట్టణంలోని సిద్దారాం రోడ్డు లో గల టాలెంట్ స్కూల్ విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం 8వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 9వ తరగతిలో ప్రధాన మంత్రి యశస్వి స్కాలర్షిప్ ఇవ్వడంకోసం అర్హత సాధించారు. ఈ ప్రధానమంత్రి యశస్వి స్కాలర్షిప్ కు టాలెంట్ స్కూల్ 9వ తరగతి విద్యార్థులకు 27,500 చొప్పున స్కాలర్షిప్ రావడం జరిగింది. స్కాలర్షిప్ పొందిన విద్యార్థులు వివరములు.. రామిశెట్టి సాయి చందన శ్రీ, వినుకొండ సాయి శ్రీ,పాకనాటి మహేష్,,బొల్లోజు సాత్విక్ సాయి సంపత్, మల్లీశెట్టి జ్యోతి సాయి కృష్ణ,చింత కింద బాల మణికంఠ, షేక్ రసూల్ బి,మాగసాని పవిత్ర, మరికంటి దీపిక, దాయక శబరీష్,షేక్ సుహాని, సుధపల్లి త్రివేణి దుర్గ,ముదునూరు దీక్షిత్ కుమార్,అదేవిధంగా 10వ తరగతి విద్యార్థులకు 30,500 స్కాలర్షిప్ రావడం జరిగిందని దండమూడి లక్ష్మి దుర్గ, జలదాని తన్మయి శ్రీజ,షేక్ పర్వీన్, గుర్రాల దీపికా సాయి ను టాలెంట్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అన్నారుగూడెంలో అంగన్‌వాడీ పిల్లలకు కంటి, మానసిక పరీక్షలు



**తల్లాడ, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని ఆన్నారుగూడెం గ్రామంలో 7వ, 1వ అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఆర్ బి ఎస్ కె డాక్టర్స్ పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్క పిల్లలను పరీక్షించి వారి కున్న లోపాలను వారి తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల బరువులను బట్టి వారి పోషణ స్థాయిని తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష దీప్తిక, కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాజేశ్వర్, జ్యోతి, తల్లాడ హెల్త్ సూపర్వైజర్ భాస్కర్, పెద్ద పుల్లయ్య, బద్రమ్మ , ఏఎన్‌ఎం విజయలక్ష్మి, అంగన్వాడీ సూపర్వైజర్ సత్యవతి, అంగన్వాడీ టీచర్స్ మీనా కుమారి, కోటేశ్వరి, సైదమ్మ పాల్గొన్నారు

## రివల్యూయేషన్ డేట్ పొడిగించాలి !

### కాలేజీ ప్రిన్సిపాల్‌కి పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో వినతి




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఎస్.అర్‌బి.జి.యన్.అర్ స్వయం ప్రతిప్రత్తి కాలేజీ లోని మూడోవా సెమిస్టర్ ఐదోవా సెమిస్టర్ రివల్యూయేషన్ తేదీలను పొడిగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పిడిఎస్‌యూ ఎస్.అర్‌అండ్‌బి.జి.యన్. అర్ కాలేజీ కమిటీ ఆధ్వర్యంలో కాలేజీ ప్రిన్సిపాల్ జాకీరూల్లాకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వొంగూరి. వెంకటేష్ మాట్లాడుతూ.. ఎస్.అర్‌అండ్‌బి.జి.యన్.అర్ కాలేజీ సెకండ్ ఇయర్ మరియు ఫైనల్ ఇయర్ 3వ సెమిస్టర్, 5వ సెమిస్టర్లకు సంబందించిన రివల్యూయేషన్ తేదీలు ఈరోజుతో ముగియనున్నాయి. ఇప్పటి వరకు చాలా మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు రివల్యూయేషన్ అప్లై చేయలేక పోయారాన్నారు. చాలా మంది విద్యార్థులు ఎక్కువగా గ్రామలలో ఉండటంతో ఆన్లైన్ రివల్యూయేషన్ చేసే టప్పుడు వెబ్సైటు నెట్వర్క్ ప్రాబ్లెమ్ తో ఆగిపోవడం పేమెంట్ కాకపోవడం లాంటి ఘటనలతో విద్యార్థులు పేమెంట్ చేయలేకపోతున్నారు అని అన్నారు. కావున తక్షణమే మూడోవా సెమిస్టర్ ఐ దొవా సెమిస్టర్ రివల్యూయేషṁ తేదీలను పెంచాలనన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్, వరుణ్, నిఖిల్, అన్వేష్, అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా డాక్టర్లకు, సిబ్బందికి సందేశం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయ్




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మధ్యాహ్నం 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 'సంధర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డా.కళావతి బాయి సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పటుచేసిన 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' సభలో జిల్లాలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న డాక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ.హెచ్.ఓ.) ఈ సంవత్సరం ప్రజలకు వైద్య రంగంలో చేయాల్సిన సేవలకు గాను ఇచ్చిన నినాదం 'ఆరోగ్యకరమైన ఆరంభాలు - ఆశాజనకమైన భవితవ్యాలు' ప్రపంచ మానవళి ఆరోగ్యం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజల ఆరోగ్య హక్కును కాపాడేందుకు 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడింది. అందుకే ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్యదినంగా జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు టోటల్ ఫర్టిలిటీ రేట్ లు ఆందోళనకర స్థాయిలో తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో, మాతా శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశంగా పరిగణనలోకి తీసుకొని అందులో భాగంగానే ఈ సంవత్సరం "అరోగ్యకర ఆరంభాలు- ఆశాజనక భవితవ్యాలు" అనే నినాదంతో ముందుకు వచ్చిన సంధర్భంగా సుస్థిర ఆరోగ్య అభివృద్ధి లక్ష్యాలతో ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడానికి ఈ సంవత్సరం చేయాల్సిన సేవలు ముఖ్యంగా మాతృ మరణాల రేటును ఒక లక్ష సజీవజననాలకు 70 కంటే తక్కువకు తీసుకురావడం, నవజాత శిశు మరణాల రేటును 1000 సజీవ జనానాలకు 12 కంటే తక్కువకు తీసుకురావడం, ఐదు సంవత్సరాలలోపు పిల్లల మరణాలను 1000 సజీవ జననాలకు 25 కంటే తక్కువ కు తీసుకురావడం, మాతా, శిశు , నవజాత శిశువులకు ప్రాముఖ్యతలో భాగంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ సహకారం, అందుబాటులో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం ,ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలు,వాటితోపాటు గర్భిణీ సమస్యలను గుర్తించి హై రిస్క్ సమస్యను తప్పించడం, నాన్యమైన ప్రసవ పూర్వ సేవలు, మంచి నాన్యమైన ప్రసవానంతర (బాలింత) సేవలు, బాలింత సమస్యలు గుర్తించడం, నవజాత శిశు సంరక్షణ, ఆరోగ్య విద్యాబోధన, మరియు కుటుంబ నియంత్రణ సేవలు సకాలంలో అందించి మాత శిశు ఆరోగ్య రక్షణలో సేవలు అందించి లక్ష్యాలను సాధించే దిశగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఒక స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి.కళావతి బాయి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. కళావతి బాయి తో పాటు డిప్యూటి డి.ఎం.హెచ్. ఓ. డా. సైదులు, ప్రోగ్రాం అధికారి డా. చందు నాయక్, మాస్ మీడియా అధికారి వి. సుబ్రహ్మణ్యం, ఎన్.హెచ్.ఎం. (డి.పి.ఓ ) దుర్గ, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజరి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామచంద్ర ప్రభువుకు పట్టాభిషేకం



**సత్తుపల్లి, ఏప్రియల్ 7 (ప్రజా జ్యోతి) :** మండల పరిధి లోని రేజర్ల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ప్రవచనకర్త ఉపన్యాస రత్న శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ ఆచార్య స్వామి చే సోమారం శ్రీరామచంద్ర ప్రభువుకి అంగరంగ వైభవంగా పట్టాభిషేక మహోత్సవం జరిగింది. వెండి కిరీటం,వెండి ఖడ్గం, వెండి పాదుకలు,వెండి రాజముద్రిక,వెండి రాజదండం మొదలైన వివిధ ఆభరణములతో శ్రీరామచంద్ర ప్రభువుకి ఘనంగా పట్టాభిషేక మహోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనందరినీ పరిపాలించగలిగినటువంటి ధర్మ పాలన అందించగలిగినటువంటి ఏకైక ప్రభువు శ్రీరామచంద్రుడని,యావత్ మానవాళికి ప్రభువు శ్రీరామచంద్రుడు అని, అందుకే రామరాజ్యం కావాలి అని ప్రతి ఒక్కరూ కోరుకుంటారని,రాముడి రాజ్యంలో ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉన్నారని, అంత చక్కగా పరిపాలించాడు అన్నారు. కూర్చొవులు కోయబడినటువంటి సూర్పడక కూడా రాముని చెడదాము అని నోరు తెరిచి తిట్లు రాక ఆ నోటితోనే కీర్తించింది రాముడి గొప్పతనాన్ని, రావణాసురుడు సైతం శ్రీరాముడు యొక్క పరాక్రమానికి ముగ్ధుడై, కీర్తించాడని ఆయన అన్నారు.. అందుకని రాముడి కళ్యాణం జరగని ఊరు అంటూ ఉండదని.. రామచంద్రుని ఇష్టపడన టువంటి వారంటూ ఉండరని ఆయన అన్నారు. ఎందుకోసం అంటే అందరిని మెప్పించి ఒప్పించి రప్పికట్టించేటట్లుగా చక్కటి పరిపాలన అందించిన టువంటి ప్రభువు శ్రీరామచంద్రుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# జీరో అకౌంట్ ఓపెన్ చేయించి పత్రాలు అందిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం పట్టణం 59వ డివిజన్ దానవాయిగూడెంలో భారతీయ జనతా పార్టీ కందుల శ్రీకృష్ణ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధాన మంత్రి జన్ ధన్ ఖాతా , ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన , ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలను పంజాబ్ అండ్ సింధు బ్యాంక్ మేనేజర్ ల వారి సౌజన్యంతో దానవాయిగూడెం ప్రజలందరి నుండీ వాటికి సంబంధించిన పత్రాలు సేకరించి అందరికీ జీరో అకౌంట్ ఓపెన్ చేసి పిఎంజెజెబివై (PMJJBY), పీఎంఎస్బివై (PMSBY) పథకాలు అన్నిటిని కూడా ప్రజలందరూ ఉపయోగించుకునే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలందరూ కూడా ప్రధానమంత్రి యొక్క పథకాలను వినియోగించుకోవడంలో అందరూ కూడా సహకరించి ఈ కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి కాలనీ ప్రజలకు చక్కగా వివరించారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కుమిలి శ్రీనివాస్, వీరవెల్లి రాజేష్ గుప్తా, కందుల శ్రీకృష్ణ, కందుల రోజా, ఏపూరి నాగేశ్వరావు, వల్లాల రమేష్, మల్లాల రాజేష్, నందూరి కిరణ్ కుమార్, అంకర్ల వీరబాబు, లంకపల్లి సాగర్, బెనర్జీ, సుబ్బారావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# యర్రా శ్రీకాంత్ మృతి బాధకారం

### సంతాపం తెలియజేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ భౌతిక కాయానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పూల మాలలు నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు... పేద ప్రజల సమస్యలపై పోరాటం చేయడంలో ఎల్లప్పుడూ ముందున్నారని కొనియాడారు..ఉద్యమాల ద్వారా బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లోనే గన్నీసంచులు అందజేయాలి

### బీజేపీ నాయకులు ఆపతి రామారావు

**తల్లాడ, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ సొసైటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలలోనే గన్నీ సంచులు అందజేయాలని బిజెపి నాయకులు ఆపతి రామారావు, తేజావత్ బాలాజీ నాయక్ కోరారు. సోమవారం ప్రజావాణిలో వారు అధికారులకు వినతిపత్రం అందించారు. మండల పరిధిలో ధాన్యం వస్తూ ఉన్నదని వచ్చే అటువంటి గ్రామాలలో తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, తేమ పేరుతో తరుగు పేరుతో రైతులకు కొర్రీలు పెట్టకుండా పారదర్శకంగా ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని చేయాలన్నారు. కార్యక్రమంలో గాధ కృష్ణారావు, పెరిక కిరణ్ కుమార్, చల్లా నరేష్, సమ్మెట రాంబాబు ఎల్లంకి సుధాకర్ పాల్గొన్నారు.



# పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం



**కల్లూరు, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :** బీ ఫార్మసీ మదర్ థెరిసా సత్తుపల్లి కళాశాల యందు చదువుకుంటున్నఇందూరి దేవేందర్ తండ్రి నాగ చారీ ఇటీవల కాలంలో సాగర్ కాల్వలో పడి మృతిచెందారు.కుటుంబ పెద్ద మరణంతో ఒక్కసారిగా ఆర్థికంగా ఇబ్బందుల్లో పడటంతో దేవేందర్ కళాశాలలో ఫీజులు కట్టలేని పరిస్థితి నెలకొనగా ఇలాంటి పరిస్థితి లో తల్లి తో కలిసి దేవేందర్ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావుని కలిసి ఆర్థిక పరిస్థితిని వివరించారు. జరిగిన విషయాన్ని గురించి రామారావు ఫౌండేషన్ దాతలకు వివరిం చగా,వెంటనే వారు స్పందించి దేవేందర్ చదువుకు అయ్యే ఫీజులు సోమవారం రూ. 69,000/- చెక్ ద్వారా అందించారు.ఇంతటి సహాయాన్ని అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ ధాతలకు విద్యార్థి కుటుంబికులు, బంధువులు,శ్రేయోభిలాషులు కల్లూరు ఫౌండేషన్ ఆఫీస్ నందు కృతజ్ఞతలు తెలిపారు.

# విశ్వశాంతిలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

### తల్లిదండ్రులు పిల్లల కోసం సమయం కేటాయించండి

### ఎంవిఐ జొన్నలగడ్డ శ్రీనివాసరావు



**సత్తుపల్లి, ఏప్రియల్ 7 (ప్రజా జ్యోతి) :** చిన్ననాటి నుంచే విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని, అందుకు వారికి రోజులో కొంత సమయం కేటాయించాలని, పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ అత్యం త ముఖ్యమని సత్తుపల్లి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే .ఎన్. శ్రీనివాసరావు అన్నారు. విశ్వశాంతి విద్యాలయంలో సోమవారం "గ్రాడ్యుయేషన్ డే" వేడు కలు నిర్వహించారు. ప్రీ ప్రైమరీ తరగతులు ముగించుకొని ప్రైమరీ విభాగం లోనికి ప్రవేశిస్తున్న సందర్భంగా యూకేజీ విద్యార్థులకు ఈ కార్యక్రమం సోమ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశంస పత్రము, మెడ ల్స్, బొకేతో అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లా డుతూ తన ముగ్గురు సంతానం వైద్య విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. మనల్ని బట్టి మన పిల్లల ప్రవర్తన ఉంటుందన్నారు. పిల్లలను సెల్ఫోన్ కు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇందుకు తల్లిదం డ్రులు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. పిల్లల ముందు ఉపాధ్యా యులను కించపరిచే విధంగా, చులకన భాగంగా మాట్లాడితే ఆ పిల్లలకు గురువుల పట్ల గౌరవభావం తగ్గుతుందన్నారు. ఇదే జరిగితే చివరకు నష్టపోయేది తల్లి దండ్రులేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచి ఆహారం, వ్యాయామంతోనే ఆరోగ్య సుభిక్షం ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి, ఏప్రియల్ 7 (ప్రజా జ్యోతి) :** నేటి ఆధునిక ప్రపంచంలో ఉరుకులు పరుగులు, హడావుడిగా జీవనం గడిపే ప్రజలందరూ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. సోమవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా అధ్యక్షుడు కట్టా శివాజీ, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. పాత సెంటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఈ రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హడావుడి రోజుల్లో,ప్రతి ఒక్కరు మంచి ఆహారం,ఒక గంట వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతి ఒక్కరూ కచ్చితంగా వ్యాయామం పాటిస్తే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అన్నారు. బయట ఆహారానికి అలవాటు పడకుండా ఉండాలని,ఇంటికే పరిమితమైన ఆహారం తీసుకోవడం వలన అనేక రోగాలు దరి చేరమని తెలియజేశారు. పరిశు భ్రతతో రోగాలు దూరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది పాల్గొనడంతో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హాస్పిటల్ పేషెంట్లకు, 2 కే రన్ లో పాల్గొన్న వారందరికీ అల్పాహారాన్ని అందజేశారు. విజేతలకు నగదు పారితోషకం తో పాటు,సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, యువ వైద్యులు లైన్స్ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.



## బావిని మళ్లీ వాడుకంలోకి తీసుకురావడానికి శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ మురళి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** ఖమ్మం నగరం 24వ డివిజన్ బోనకల్ క్రాస్ రోడ్ లో గత 20 సంవత్సరాలు నుండి వాడకుండా ఉన్న పాడుబడిన బావిని పూడిక తీపిచ్చి దానికి అనుసంధానంగా ఒక ట్యాంకును కట్టి సబ్మెర్సిబుల్ మోటార్ పెట్టించి దాన్ని మళ్ళీ వాడుకులోకి తీసుకురావడానికి మరియు మిగతా ప్యాచ్ వర్క్ 4,80,000 తో వర్కుని ప్రారంభించిన స్థానిక 24వ డివిజన్ కార్పొరేటర్, తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపుమురళి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు , డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు

(మొదటి పేజీ తరువాయి..)



శుభ్రంగా ఉంచాలని, పాఠశాల పక్కన ఉన్న గ్రౌండ్ లోని పిచ్చి మొక్కలను తొలగించి, స్థలం చదును చేసి వాడుకలోకీ తీసుకొని రావాలని సూచించారు. ఇంత సువిశాలమైన గ్రౌండ్ ఉందని, దీనిలో ఫుట్ బాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ కోర్టులను ఏర్పాటు చేసి క్రీడలను పిల్లలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. ఆనతరం తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బుక్ ని తీసుకొని విద్యార్థులను ఇంగ్లీష్ పాఠం చదవమని అడిగి ఇంగ్గీష్ పదాల ఉచ్చారణలో గ్రామర్ మెళుకువలు నేర్పించారు. పలువురు విద్యార్థులని మీరు భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారు అని అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని పెద్ద పెద్ద ప్రయోగాలతో ముందుకు పోతుందని తెలిపారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బంది కలిగిన చెడు ప్రవర్తన వ్యక్తులు కనిపించిన చెప్పాలని అన్నారు. చెడు వద్దు చదువే ముద్దు అని విద్యార్థులకు ఉద్భోదించారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన అందించే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. వేసవికాలంలో ఖమ్మంలో కోడింగ్ సిస్టం ఏర్పాటు చేసి 50 కంప్యూటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, సమ్మర్ క్యాంపులో ఈ కోడింగ్ సిస్టంలో విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ పెంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# వైద్య సిబ్బంది సేవా దృక్పథంతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రజలకు వేగవంతంగా మెరుగైన వైద్యసేవలు అందించాలి

### గ్రామాలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించేందుకు గర్భిణులకు అవగాహన కల్పించాలి

### లంకాసాగర్ ప్రాధమిక ఆర్యోగ్య కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేప్రజల పట్ల సేవా దృక్పథంతో పని చేసి, ప్రభుత్వ వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం పెనుబల్లి మండలం లంకాసాగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్యసేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ల్యాబ్, ఆసుపత్రి నిర్వహణ దలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లిహాసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, పయినం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. మందుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు. ల్యాబరేటరీ పరిశీలించి, ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ లో పరీక్షలకు కావాల్సిన పరికరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. టేలీమానస్ నిర్వహణ గురించి, ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, వేంసూరు మండల తహసీల్దార్ గంటా ప్రతాప్, వైద్యాధికారులు డా. కిరణ్ కుమార్, పూలమ్మ, సుగుణదేవి, వాసు, నిర్మల కుమారి, కృష్ణవేణి, శ్రీను సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



# జీళ్ళచెరువులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



**కూసుమంచి, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జీళ్ళచెరువు గ్రామంలో మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంద్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు ప్రారంభించారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని సీతారామాలయం రోడ్డు బజార్ లో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈజీఎస్ పథకం నుంచి మంజూరు చేసిన నిధులతో నూతన సీసీ రోడ్డుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ వచ్చిన అతి కొద్ది నెలల్లోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక సీసీ రోడ్లు మంజూరు చేశారని, జీళ్ళచెరువులో ఇన్ని సీసీ రోడ్లు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జీళ్ళచెరువు మరింత గ్రామాభివృద్ధి జరుగుతుందని అశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, బాలబోయిన శ్రీనివాస్, దేవాలయ డైరెక్టర్ లు రామడుగు నాగేశ్వరరావు, గుమ్మడెల్లి వెంకన్న, కత్తి శ్యామ్, బెజవాడ శ్రీకాంత్, పెంద్ర ప్రసాద్, పెంద్ర నాగేష్, గుమ్మడెల్లి నరేష్, గుమ్మడెల్లి వెంకన్న, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి వీరబాబు,గుమ్మడెల్లి గణేష్, గుమ్మడెల్లి ఉపేందర్, పెంద్ర కుమార్, పెంద్ర ఎర్రయ్య, పెంద్ర రవి, గ్రామస్థులు కత్తి గోపయ్య, వల్లెపు గోపయ్య, గోపి వీరయ్య, గండికోట వెంకట్రావ్, అంజి గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్ర శ్రీకాంత్‌కి బిఆర్ఎస్ ఘననివాళి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ పార్థివ దేహాన్ని సందర్శించి, ఆయనకు ఖమ్మం నగర టీఆర్ఎస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజుమాట్లాడుతూ.. ఎర్ర శ్రీకాంత్ శ్రమజీవుల హక్కుల కోసం పోరాడిన అగ్రగామి నేత అని కొనియాడారు. సామాజిక సమానత్వం, కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. ఆయన ఆకస్మిక మృతితో ప్రజలకు తీరని లోటు ఏర్పడిందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొని తమ నివాళులు అర్పించారు. నివాళులర్పించిన ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, టేకులపల్లి సొసైటీ, ఆంధ్ర బ్యాంక్ చైర్మన్ బి. రెడ్డి నాగచంద్రారెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్,కార్పొరేటర్ మక్బుల్,ఆరెంపుల వీరభద్రం,మాటేటి కిరణ్,ముత్యాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలాయపాలెం మండల సమస్యల పరిష్కారానికై ప్రజావాణిలో బీఎస్పీ వినతి



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల సమస్యలు పరిష్కరించాలని బహుజన సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో మండల బీఎస్పీ నాయకులు కొమ్ము పూలే ప్రజావాణిలో వినతి పత్రం అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా పూలే మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మరణించిన వారి రేషన్ కార్డులు ఇంకా కొనసాగుతున్నాయని, వాటిని వెంటనే రద్దు పరచి వాటి స్థానంలో మీసేవ సెంటర్ల ద్వారా అర్హులైన కొత్తవారికి అవకాశం కల్పించాలని, మండల కేంద్రంలో ప్రధానంగా సీసీ రోడ్ల కొరత ప్రధాన సమస్యగా ఉందని సీసీ రోడ్లో అరకొరకగా అసంపూర్తిగా ఉన్నాయని ప్రజలు అత్యధికంగా ఉపయోగించే గ్రామపంచాయతీ నుండి ఉండేటి దాస్ ఇంటి వరకు, వరంగల్ ప్రధాన రహదారి నుండి కరెంట్ ఆఫీస్ పక్క రహదారి తిరుమలాయపాలెం గ్రామానికి మధ్య ఉన్న ప్రధానమైన దారి, అదేవిధంగా గ్రామంలో ముత్యాలమ్మ గుడి దగ్గర లింక్ రోడ్డు, గ్రామంలో చాలావరకు లింక్ రోడ్లు లేక సిసి రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని ఈ రోడ్లన్నీ పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులను ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలోని అంగన్వాడి రెండవ సెంటర్ 80 శాతం పూర్తయి కూడా నిరుపయోగంగా ఉందని దానిని తక్షణమే పూర్తి చేయాలని, బీరోలు గ్రామంలో దీర్ఘకాలికంగా సిసి రోడ్ల సమస్య ఉందని వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని ప్రజా పాలనలో వినతి పవిత్రం అందజేశామని తెలియజేశారు.

# కాకరవాయిలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలి

## మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో గ్రామ కంఠం సంబంధించిన ప్రభుత్వ భూములను ఆక్రమణ గురవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవట్లేదని సోమవారం ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కార్యక్రమంలో తాసిల్దార్ సుధీర్. ఎంపీడీవో సిలార్ సాహెబ్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పంచా యతీ సెక్రటరీలకు, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన కూడా కాకరవాయిలో గ్రామ కంఠం భూములను ఆక్రమించిన వారిపై ఎలాం టి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పట ికైనా ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పెట్టిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రతి అప్లికేషన్ పరిశీలించి పరిష్కారం చేయాల్సినటువంటి అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని నాగేశ్వరరావు అన్నారు. కాకరవాయి గ్రామంలో 30 మంది వరకు ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఎంఎల్)మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరుపేదల దళిత, గిరిజన, మైనార్టీ, వెనుకబడిన కులాలకు పంచి పెడతామని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి కాకరవాయి గ్రామంలో ఆక్రమణకు గురైనటువంటి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయ కుడు తిమ్మిడి హనుమంతరావు, మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి సోమన పల్లి వెంకటేశ్వర్లు, (ఎస్వి) మాస్ లైన్ కాకర వాయి గ్రామ కార్యదర్శి కొత్తపల్లి శివయ్య, గ్రామ నాయకులు నల్లగట్టు చంటి, పిడిఎస్యు నాయ ఒకుడు తిమ్మిడి రఘుబాబు పాల్గొన్నారు.

## యర్రా శ్రీకాంత్ మృతికి మంత్రి పొంగులేటి సంతాపం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యు లు యర్రా శ్రీకాంత్ మృతికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమా చార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఓ ప్రకటన విడుదల చేశారు. చిన్నతనం నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆయన మృతి వారి పార్టీకి తీరని లోటు అని తెలిపారు. శ్రీకాంత్ ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ప్రకటించారు.



## ఎర్రగడ్డ గ్రామపంచాయతీ ఆకస్మిక తనిఖీ చేసిన పంచాయతీ అధికారి రాంబాబు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామపంచాయతీ రికార్డులను డివిజనల్ పంచాయతీ అధికారి టి.రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంటి పన్ను వసూలు, గ్రామసభ, నగదు పుస్తకాలు తనిఖీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ నర్సరీ, సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రంను తనిఖీ చేశారు. ఆర్థిక సంవత్సరం పూర్తి అయినందున అన్ని రికార్డులను పూర్తి స్థాయిలో అప్డేట్ చేయాలని, నర్సరీ నందు ప్రజలకు అవసరమైన మొక్కలు పెంపకం చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మాధవి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉప్పల వెంకటేశ్వర్లు మృతిపై ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక సారథి నగర్ ప్రాంత నివాసి ఉప్పల వెంకటేశ్వర్లు ( రిటైర్డ్ FCI ఉద్యోగి) కొన్ని రోజులుగా అస్వస్థకు గురై నేడు మృతిలి చెందటంపై డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి మృతితో శోకసముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ విషాద సంఘటనలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ ,మైనారిటీలి నాయకులు బాబా, డివిజన్ బాధ్యుడు కిషన్ నాయక్, అబ్దుల్, ఖాదర్, లిప్రభాకర్, శ్రీను, బాజీ, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీయ్ యువ వికాసం పథకం పై అవగాహన సదస్సు

### ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బేగ్

**ఖమ్మం ప్రతినిధి, (జ్యోతిజ్యోతి) :** ఖమ్మం నియోజకవర్గం స్థాయిలో నేడు మధ్యాహ్నం 3.00 గంటలకు నూతన కలెక్టరేట్ కార్యాలయం (IDOC), వి.విపాలెం నందు రాజీవ్ యువ వికాసం పథకంలి పై జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో ముస్లిం, క్రైస్తవ మత పెద్దలతో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయనైనది. కావున తమరు అందరూ కార్యక్రమంనకు హాజరు కాగలరని కోరుచున్నాను.



## రోటరీనగర్ మార్కెట్‌ను ఫిష్‌మార్కెట్‌గా మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి

ఎటువంటి మార్పులు చేయాలి అనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతున్న ఆధునీకరణ, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, డయాస్ ఏర్పాటు, వెనక వైపు లైటింగ్ తగ్గకుండా చర్యలు, గోడలకు ఆకర్షణీయమైన రంగులు వేయడం, సీటింగ్ అరేంజ్మెంట్స్ వంటి అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ సందర్భంగా జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, పంచాయతీరాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

